


జ్ఞాన యోగం
విచారణ
ముక్తికాంతావిలాసం



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద



"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

ముక్తికాంతావిలాసము.

ఇది

ఆచంటపురసముద్భవుండగు

శ్రీగవరాజు సూర్యనారాయణశర్మచే

రచియింపఁబడి

పెద్దాపురమునందలి
శ్రీజగపతి ముద్రాక్షరాలయంబున
ముద్రింపఁబడినది.

1918

ఉపోద్ఘాతము

శ్లో॥ అనిత్యాని శరీరాణి, విభవోనైవశాశ్వతః
నిత్యంసన్నిహితోమృత్యుఃకర్తవ్యోధర్మసంగ్రహః

అనునట్లు లోకంబున సకలజన్మములలోను శ్రేష్ఠమైనది మానుషజన్మము. అట్టి యుత్తమజన్మ లభించినందుకు దేహాదు లనిత్యమని, అయిశ్వర్యంబు లశాశ్వతమని, భోగములు నిరర్థకమని, మృత్యువు సత్యమని నిశ్చయించి. జన్మసాఫల్యమైన మోక్షధర్మమును శీఘ్రముగా గ్రహించవలసినదని జ్ఞానశాస్త్రము బోధించుచున్నది. గనుక యీమానవజన్మములో తానేమి సంపాదింపవలసినదో, తానేమి అనుభవించవలసినదో, తానే విచారించిన సూక్ష్మములోనే మోక్షమని ఒక్కయుక్తిలోనే ముక్తియని తన్ను తానెరిగిన తానే బ్రహ్మమని అట్టి బ్రహ్మానందమే తానసనుభవించవలసిన దని తనకే, తెలియబడుచున్నది. అది యట్లంటే—

ప్రశ్న. మోక్ష మనగా యెటువంటిది?

ఉ. జీవుడు దేవు డగుటయే మోక్షము.

ప్ర. జీవు డెట్టివాడు? దేవు డెట్టివాడు?

ఉ. తన్ను తా నెరుగక తల్లడించువాడే జీవుడు. తన్ను తా నెరిగి సుఖించువాడే దేవుడు.

ప్ర. జీవుడెక్కడనున్నాడు? దేవుడెక్కడనున్నాడు?

ఉ. దేవుడే జీవుడై దేహములో నున్నాడు గాని దేవునికంటె జీవుడు వేరుగాలేడు.

ప్ర. దేవుడే జీవుడైనయెడల తన్ను తానెందు కెరుగడు?

ఉ. దేహేంద్రియాదులతో గలసి దేహము తానని భ్రమించుచున్నాడు.

ప్ర. అట్లైన జీవుడు దేవు డెట్లగును?

ఉ. తన స్వరూపము తా నెరిగిన జీవుడు దేవుడే అయియున్నాడు.

ప్ర. తన స్వరూపము తా నెరుగుట యెట్లు?

ఉ. తనశరీరములో నేనని పలుకుచున్న వస్తువును తానని గ్రహించుటయే తన్ను తా నెరుగుట.

ప్ర. ఈదేహేంద్రియాదులలో నేననేవస్తువు యేది?

ఉ. తెలివిరూపమై సర్వమును గ్రహించుచున్నదే ఆత్మవస్తువు.

ప్ర. తెలివనగా నెటువంటిది?

ఉ. ప్రజ్ఞానమని, ప్రత్యగాత్మని, చైతన్యమని,

ఎరుకని, తెలివని పర్యాయనామములు గాని అకల్పిత స్వయం వ్యక్తమైన పరబ్రహ్మవస్తు వొక్కటియే తెలివిరూపమై సర్వదేహములలోను ప్రకాశించుచున్నది.

ప్ర. అట్టి పరబ్రహ్మమునకు అజ్ఞానజీవభ్రాంతి యెట్లు వచ్చినది ?

అనాదిమూల ప్రకృతివలన బ్రహ్మమందు జీవభ్రాంతి కల్పితమగుచున్నదిగాని జ్ఞానాజ్ఞానములు రెండును బ్రహ్మమందు లేవు. గనుక బ్రహ్మము తానని యెరిగిన తానే దేవుడని తాత్పర్యము.

శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః

ముక్తికాంతావిలాసము.

మొదటిభాగము

స్వస్వరూపస్వయంబోధిని

శ్లో. వందేగురూణాం చరణారవిందే సందర్శితస్వాత్మ
సుఖావబోధే. జనస్యయేజాంగలికాయమానే
సంసారహాలాహలమోహశాంత్యై.

అనగా లోకములోని మాయాకల్పితశరీరధారులకు దారాపుత్ర సంసారసంబంధమువలన స్వస్వరూపవిస్మృ

తిగలిగి తాపత్రయాగ్నిచే జన్మమృత్యు భయోత్పా తముసంభవించుచుండును. అట్టిసంసారదవానలముయే పరమగురుని, నిజబోధవలన నివర్తించి స్వస్వరూపమైన పరమాత్మదర్శింపబడుచున్నదో అట్టిపరమగురుని పాదా రవిందముల కనేకవందనములు సభక్తిపూర్వకముగా నమర్పించి ఆత్మబోధ ప్రకటింపబడుచున్నదనితాత్ప ర్యము.

శ్లో. స్వయంవ్యక్తం, స్వయంవ్యాప్తం, స్వయంజ్యోతి
 స్వయంప్రభ, స్వయంసంవిత్, స్వయంపూర్ణం
 సచ్చిదానందమద్వయం.

అనగా యీనామరూపప్రపంచమునకు అధిష్ఠా నమైన ఆదిపరబ్రహ్మము సృష్టికిపూర్వమే అకల్పితస్వ యంజ్యోతియై సూర్యునివలెప్రకాశింపుచు సముద్రము వలె పరిపూర్ణమై పర్వతమువలె నిశ్చలమై తానేమి యు నెరుగకుండుటవలన బ్రహ్మమనగా నిప్రతియోగి కమనీ అద్వితీయమనీ అమాయకమనీ సచ్చిదానందమనీ సృష్టించును పేరొనబడుచున్నదిగాని బ్రహ్మమునం దు నామరూపగుణప్రకారములు లేవని తాత్పర్యము.

శ్లో. అహంశక్తి రహంవృత్తి, రహంప్రకృతిరహంస్మృతిః
 అహంకర్తా అహంభోక్తా, అస్తిభాతిప్రియంస్వయం

అనగా అఖండసచ్చిదానందపరబ్రహ్మమునందు అనాదిమూలప్రకృతియైన బ్రహ్మశక్తి అహంవృత్తిరూపమైజనించి సర్వజగత్తును సృజించి దేహరూపమై కర్తృత్వభోక్తృత్వంబులు కల్పించుటవలన నిర్వికారుండైన ఆత్మకు ప్రకృతివికారంబు లారోపితములై జన్మమృత్యు జీవభ్రాంతి సంభవించుచున్నదని తాత్పర్యము.

శ్లో. ఇదంవిశ్వమిదందృశ్యం,స్వాత్మమాయాస్వకల్పితం.
నామరూపాత్మకంసర్వం, నాస్తిభాతిప్రియంసదా

అనగా యీదేహాదిప్రపంచముసర్వము యింద్రజాలమువలెనే సచ్చిదానందబ్రహ్మమైన తనయందు సంకల్పశక్తియైనమాయచే జనించిఉన్న బ్రహ్మమును లేనట్లున్నూ లేనిప్రపంచ మున్నట్లున్నూ, తోపించుచున్నది గనుక అస్తిభాతి, ప్రియరూపమైన ఆత్మయే సచ్చిదానంద బ్రహ్మమనిన్నీ అనృతజడదుఃఖస్వరూపమైన ప్రకృతియే బ్రహ్మశక్తియనిన్నీ నామరూపప్రపంచమే మిథ్యాభూతమనిన్నీ తాత్పర్యము.

శ్లో.అహంవృత్తిస్స్వయఙ్ఞప్తిః ప్రకృతిపురుషమయంజగత్
అహంజీవస్వయంబ్రహ్మఅహంవృత్తిలయంస్వయం

అనగా అఖండవ్యాక్తియైన బ్రహ్మమే స్వయం

వ్యక్తమైన పురుషుడనిన్నీ, అహంకృత్తియైన మనస్సే బ్రహ్మశక్తియైన ప్రకృతియనిన్నీ, వృత్తిజ్ఞప్తులైన ప్రకృతిపురుషులే జీవబ్రహ్మలనిన్నీ, ప్రకృతిపురుషాత్మకమైన జగత్తే మాయాకల్పితమనిన్నీ, నిశ్చయించి అహంకృత్తియైన తనమూలప్రకృతిని అఖండవ్యక్తియైన తనయందు లయింపజేసి స్వయంబ్రహ్మము తానై స్వస్వరూపమందు క్రీడించుచున్నదియే మోక్షసామ్రాజ్యపట్టాభిషేకమని తాత్పర్యము.

శ్లో. హృదాకాశోదితో హ్యాత్మా, బోధభానుస్తమోపహృత్। సర్వవ్యాపి సర్వధారి భాతిసర్వం ప్రకాశతే.

వ్యాఖ్యానము. ఏవంశోధితః ప్రత్యగాత్మా, బ్రహ్మాంతఃకరణావృత్తౌ, ప్రతిబింబితః, స్వస్వాశ్రయతమోరూపాజ్ఞానముపసంహరన్, భానురివ, సర్వస్వరూపప్రకాశితేత్యర్థః.

తాత్పర్యము. స్వస్వరూపమనగా యీదేహస్తమైన ప్రత్యగాత్మ కేవలజ్ఞానస్వరూపియగుటవలన సూర్యునివలె స్వయంప్రకాశమై తానుదహరాకాశమందు దయించి అంతఃకరణవృత్తులయందు భానునివలె ప్రతిఫలించి ఆత్మయందు ఆవరణవిక్షేపరూపమై ఆవరించిన అజ్ఞానాంధకారమును జ్ఞానదీపమైనివర్తించి సర్వాధి

ష్ఠానమైన స్వస్వరూపమును తనంతటతానే ప్రకాశింప చేయుటవలన ముముక్షువులకు ఆత్మబోధ సూర్యుని వలె ప్రకాశింప మూలాజ్ఞానము నివర్తించుచున్న దని తాత్పర్యము.

“యస్యాత్మా కేనవా ప్రకారేణసర్వవ్యాప్యస్యేత్యతీజానీయా దిత్యాశంక్యాహ సాక్షాద్వక్తుమశక్యత్వాత్ అనణ్వస్థూల మిత్యాదిశ్రుత్యా అసదనిరసనద్వారా। నిషేధాదిహే తుభూతం సన్మాత్రంబ్రహ్మైవ జానీయాదిత్యాహ ”

అనగా లోకంబున ఎవ్వనికైనా తనయాత్మ యొక్కటే సర్వత్రా వ్యాపించి సర్వమును ప్రకాశింప జేయుచున్నదని యేసాధనముచేత తనకు తెలియబడు చున్నదని విచారించిన, అవాఙ్మానసగోచరమైన పర మాత్మను ఇట్టి దట్టి దని చెప్పుట కలుగిగానందున అణు వు గాదని, మహత్తుగాదని, అణువు కంటె ర్యాఘియని మహత్తు కలితమని శ్రుతిజెప్పినట్లు అసత్తయిన దేహేం ద్రియాదులన్నిటిని తానుసత్తామాత్రమై గ్రహింపు చు ఇది నేనుగాదు ఇదినేను గాదని సర్వమును తానే నిషేధించి అధిష్ఠానము తానై సాక్షిమాత్రముగా శే షించునదియే బ్రహ్మస్వరూపముగా ఆత్మవేత్తలు తె లుసుకొనుచున్నా రని తాత్పర్యము.

" మనుష్యేషుశతకోటి సంఖ్యాకేషు, యఃకశ్చిత్ యీ
శ్వరప్రసాదపాత్రీభూత ఏవంకూటస్థానంగచిద్రూపం
ఆత్మానం అద్వయం అఖండానందైకరసం పశ్యతిస
ఆశ్చర్యవదేవ భవతి; యథాహానుమతః సముద్రోల్లంఘన
మాశ్చర్యంతద్వత్ అతిసర్వవిషయాశా పాశం నిర్ద
హ్యామోక్షేచ్ఛాకారణ మాశ్చర్యం. మోక్షేచ్ఛా
యాః అతిదుర్లభత్వాత్, బహుజన్మాభ్యాసత్వాత్,
బహుపుణ్యపరిపాక సాధ్యత్వాత్, చిత్తప్రసాదైక
మూలత్వాచ్చ సంతీర్ణాశేష, విషయాశాసింధుః శుద్ధా
త్మామోక్షైక కామో ముముక్షుః అతిదుర్లభః ఇత్యర్థః

అనగా లోకంబునమనుష్యకోటిలో నూరుకోట్ల
కొకానొకడు పరమేశ్వరానుగ్రహపాత్రుండై అఖండా
నందరసంబైన ఆత్మనుదర్శించుట మహాదుర్ఘటము.
అదియెట్లంటే అతిపరాక్రమశాలియైన ఆంజనేయులు
అలంఘ్యమైన మహాసముద్రమును అవలీలగా దాటిన
ట్లు జన్మమృత్యుసంసారబద్ధుండైనజీవుండు సర్వలోక
విషయభోగవిరక్తుండై ఆశాపిశాచంబైన కామపాశ
ముఖండించి నిష్కామత్వంబున మోక్షకామియగు
టయె దుర్లభ్యము. మోక్షేచ్ఛయనగా అనేకజన్మము
లందుయీశ్వరోపాసనాదిసత్కర్మలనుజేయుటవలననూ

అనేక పుణ్యఫలములచే మనఃపరిపాకము నొందుట వలననూ,సర్వలోకభోగసంతుష్టుండై సకలవిషయాశా సముద్రమునులంఘించిపరిశుద్ధచిత్తుండై అత్యాతురము ముక్షుండగుటమె మహాద్భుతమైనదని తాత్పర్యము.

"బ్రహ్మాసత్యం జగన్మిధ్యేతినిశ్చయపూర్వకం బ్రహ్మైవాహమితి పరోక్షజ్ఞాన సముత్పన్నంస్యాత్; అత్రజ్ఞాన నిష్ఠాసిద్ధేః మహద్వైరాగ్యం తీవ్రమోక్షేచ్ఛా తత్పరత్వంచ ఏతత్త్రితయమేవకారణం; తథాపి ఇంద్రియనిగ్రహ భావేవైరాగ్యాది జ్ఞాననిష్ఠాచనసిధ్యతి. అతఃసాధకస్యయత్నతఃఇంద్రియజయస్సంపాద్యః."

అనగా సాధనచతుష్టయ సంపన్నుండైనముముక్షువునకు నిత్యానిత్యవివేకమువలన సర్వదృశ్యప్రపంచముమిధ్యాభూతమనియు,సర్వాధిష్ఠానపరబ్రహ్మముతాననియు, పరోక్షజ్ఞానముజనించిననూ అపరోక్షబ్రహ్మసాక్షాత్కారమునకు దృఢవైరాగ్యము, అత్యాతురముముక్షత్వము, ఉత్తమశ్రద్ధ యీమూడును ముఖ్యసాధనమైనను. ఇంద్రియనిగ్రహములేకుండిన వైరాగ్యబోధోపరతులు సిద్ధింపవుగనుక అభ్యాసితగు ప్రయత్నముచే యింద్రియనిగ్రహమును ముందుగానభ్యసించవలెనని తాత్పర్యము.

"ఇంద్రియాణాం విషయాభిముఖేనపురు
షాకర్షణసామర్థ్యేపి, స్వరూపానుసంధా
నేచ్ఛయా, సర్వేంద్రియాణితిరస్కృత్య
ఆత్మానుసంధానేన పరివర్తమానత్వం
ధీరత్వమిత్యర్థః.

అనగా బ్రహ్మనిష్ఠుండు తనమానసేంద్రియం బులు తన్నువశపరచుకొని విషయబద్ధునిజేయుచున్నవని గ్రహించి ప్రతిబంధములైన దేహేంద్రియాదులను బ్రహ్మనిష్ఠాబలంబున జయించి ఆత్మాసక్తచిత్తుండై నిరంతరబ్రహ్మనిష్ఠచే బ్రహ్మానందసుఖం బనుభవించ వలెనని తాత్పర్యము.

"నిత్యానిత్యవివేక వైరాగ్యాభ్యాం, తీవ్ర ముముక్షుతయాచ, సర్వంసన్యస్య యేముముక్షవః శ్రవణంకుర్వంతి తేషాంముక్తిః సమ్యజ్ఞానేనవినా, నసి ధ్యతి; సమ్యజ్ఞానంచసమాధింవినానసిధ్యతి సమాధిశ్చ ఇంద్రియనిగ్రహంవినా, నసిధ్యతి, ఇంద్రియనిగ్ర హోపి నిశ్శేషరాగాదిత్యాగంవినా, నసిధ్యతి;"

అనగా యేముముక్షువులు ఆత్మానాత్మవివేక ఇహాముత్రార్థఫలభోగ విరాగశమాది షట్కసంప న్నులై, వేదాంతశ్రవణముచేయుదురో అట్టిపూర్ణాధి

కారులకు ఆరూఢజ్ఞానమువలనగాని జీవన్ముక్తి సిద్ధింపదు. అట్టిదృఢజ్ఞానము నిశ్చలసమాధివలనగాని లభింపదు. అట్టి నిర్వికల్పసమాధి యింద్రియనిగ్రహము వలనగాని పొందబడదు. సర్వవస్తువిషయానురాగమును విడువకగాని యింద్రియజయము వశముగానేరదు. గనుక బ్రహ్మనిష్ఠయందు నిరంతరాభ్యాసబలంబున సర్వవాసనాక్షయ మనోలయంబుగావించి బ్రహ్మసాక్షాత్కారమునుపొందవలెనని తాత్పర్యము.

"జన్మానేకశత సహస్రకృతసుకృతపరిపాకేన, శృత్యాచార్య ఈశ్వరప్రసాద పౌష్కల్యం ప్రాప్తవతో, యస్యసమాధినా సర్వమిదమహంచ బ్రహ్మైవేతి బ్రహ్మపరోక్షవిజ్ఞానం అప్రతిబద్ధంభవతి; తస్య మహాత్మనః స్థితప్రజ్ఞస్య ప్రబుద్ధస్య స్వప్నవ్యవహారవత్ అహంమమేదమిత్యాది వ్యవహారోవినివర్తతే; నిద్రావత్ అవిద్యాయా వినష్టత్వాత్ తత్కార్యస్యాపినిశ్శేషనివృత్తిః; అతఃప్రబుద్ధోజాగరఇవజీవన్ముక్తో బ్రహ్మవిత్ బ్రహ్మణ్యేవఆరమతి."

అనగా అనేకకోట్లజన్మములందు చేయబడిన పుణ్యఫలమువలన ఈశ్వరానుగ్రహబలంబున ఎవనికి సద్గురుకటాక్షలబ్ధంబగు నిశ్చలసమాధియందు సర్వప్రి

పంచమున్ను బ్రహ్మస్వరూపమే యనిన్నీ ఆబ్రహ్మ ముతనస్వరూపమేయనిన్నీ స్వానుభవజ్ఞానము దృఢనిశ్చయమగుచున్నదో అట్టిబ్రహ్మజ్ఞుడు అఖండపరిజ్ఞానవంతుడై నందున నిద్రమేల్కొన్నవానికి స్వప్నవ్యాపారము మిథ్యాభూతమైనట్లు దేహము తా ననెడిఅహంకారమును, యింద్రియంబులు తనవియనెడి మమకారంబును, అవిద్యాకార్యమంతయు స్వప్నతుల్యమైనివర్తించుచున్నది. గనుక బ్రహ్మవిదుడు జీవన్ముక్తుడై మహాజాగ్రితనుబొంది బ్రహ్మమైనతనయందు తానేరమించుచుండునని తాత్పర్యము.

"స్వతఃసిద్ధేనిత్యకూటస్థానంగ చిద్రూపే చక్షుషోరూపవత్ సర్వత్రిఉపలభ్యమాన ఆనందైకరసాత్మని స్వస్వరూపేక్రీడన్ రమమాణో బ్రహ్మవిత్ ఆత్మనాస్వస్వరూపేణైవతుష్టః, స్వాత్మానందరసానుభూత్త్యైవసంతోషం తృప్తించప్రాప్య అమృతరసపాయీలవణాంబువత్ తుచ్ఛంవిష యసుఖం.నాపేక్షతే.

అనగా బ్రహ్మనిష్ఠుండు స్వయంవ్యక్తమై, నిత్యమై, కూటస్థమై, అవంగమై, చిద్రూపమై ప్రకాశించుచున్న తన ప్రత్యగాత్మను నేత్రముచే రూప

మునుచూచునట్లు విజ్ఞానదృష్టిచే నంతటనుదర్శించుచు తన స్వరూపమందు తానేరమించుచు బ్రహ్మమయుడై విహరించుచు తనయందుతానే పరితృప్తినొందుటవలన అట్టివాడు తుచ్ఛమైనవిషయభోగముల నపేక్షింపడని తాత్పర్యము.

"యథావివేకీ సూక్ష్మబుధ్యాతరంగఫేన
బుద్బుదాద్యమ్మయంసర్వం జలామాత్రం
పశ్యతి; యథాకటక మకుటాదిహైమం
సర్వం హేమమాత్రంపశ్యతి; తథాప్రత్యక్
దృష్ట్యాస్వంచ జగత్సర్వంచ బ్రహ్మమాత్రం
పశ్యతి; సఏవఅద్వైతదర్శీ అవిద్యాబం
ధవిముక్తశ్చతస్యమహాత్మనః సిద్ధస్య
సుప్తోత్థితవత్ స్వాతిరిక్తమపశ్యతః
పూర్ణవృత్తేః బ్రహ్మవిద్వరిష్టస్య లోకప్రవృత్తి
ర్నసంభవతి."

అనగా లోకంబున వివేకవంతుండు సూక్ష్మ బుద్ధివలన సముద్రతరంగ బుద్బుదంబుల నన్నిటిని జలమయముగాను మకరకుండలకిరీటాదుల నన్నిటిని స్వర్ణమయముగాను గ్రహించునట్లు ముముక్షుండైన జీవుండు విజ్ఞానదృష్టివలన తానున్నూ జగత్తున్నూ బ్రహ్మ

మయముగా గ్రహించుటయె అద్వయిత సిద్ధి యనబడు చున్నది. అట్టి అద్వయబ్రహ్మమునకు అజ్ఞానప్రతిబంధము నివర్తించుటవలన నిద్రించువాని కన్యముతోచ నట్లు అంతఃకరణవృత్తికి బ్రహ్మమైన తనకంటె అన్య మేమియును తోచనందున బ్రహ్మజ్ఞానులకు దేహము తాననే యహంవృత్తి కలుగనేరదని తాత్పర్యము.

"జపాకుసుమసాన్నిధ్యాత్ స్ఫటికేరక్తిమవత్
అనాత్మసాన్నిధ్యాత్ ఆత్మని ప్రతీయమానాని
అనాత్మకర్తృకాణి సర్వాణ్ప్రకృతిరేవకరోతి
నాహంకరోమీతి అధ్యాత్మవిద్యయా
స్వయంబ్రహ్మభావమాపద్య విద్వాన్ తిష్ఠత్."

అనగా లోకంబున శ్వేతవర్ణమైన శుద్ధస్ఫటికమువద్ద రక్తవర్ణమైన రత్నపుష్పముఉంచినస్ఫటికము రత్నముగా తోచునట్లు అసంగచిద్రూపమైన ఆత్మకు అనాత్మసంబంధమైన ప్రకృతివికారంబులు ఆరోపింపబడుచున్నవి గనుక ఆత్మయైన తాను ప్రకృతికంటె వేరగుటవలన కారణకార్య కర్తృత్వంబులు మాయాకృత్యంబులుగానీ ఆత్మకృత్యంబులు గావని నిశ్చయించి బ్రహ్మవిద్యాపరిభావమువలన సర్వసాక్షియై సాక్షీ యానుభూతిం జెందువాడే సర్వజ్ఞుడని తాత్పర్యము.

॥యథాకన్యకా, స్వయంబుతుమతీభూత్వా స్వజనం త్యక్త్వాభర్తారమేకమాశ్రిత్య, తదేకాలంబనాభూత్వా, తత్రైవరమతే తేనైవ తుష్యతి, హృష్యతి, ఆనందతి, నాన్యంశ్శృణోతి, పశ్యతి, స్మరతి, స్పృశతి, స్వయం పతివ్రతాభూత్వాతత్రైవతిష్ఠతి; తథైవ యస్యబ్రహ్మ విదుషోపరిజ్ఞానసమాధినా ప్రౌఢీభూయదేహం, ప్రాణం, ఇంద్రియజాతంచ, సర్వందూరతః పరిత్యజ్య, సచ్చిదానందైకరసం పరంబ్రహ్మైకమేవ మాశ్రిత్య, తదేకాలంబనాభూత్వా, తత్రైవరమంతి, క్రీడంతి, నందంతి, దుష్యంతి, హృష్యంతి, సతీపతివ్రతావత్, నాన్యంశ్శృణోతి, పశ్యతి, ధునుతే, విజానాతి, స్వయంసదా తదాత్మనా తిష్ఠతి,సఏవ జీవన్ముక్తి సుఖంవిదేహాకైవల్యసుఖంచ విందతి."

అనగా లోకంబున రజస్వలయైన కన్య తనతలిదండ్రులను విడచి తన భర్తనే ఆశ్రయించి భర్తనెప్పుడును విడువక భర్తతో నేరమిం

పుచు క్రీడింపుచు పతియందే తృప్తినొంది పతికంటె అన్యులనుచూడక, యేవిషయమునువినక, యేవస్తువును ముట్టక, యేసుఖమును కోరక పతివ్రతయై తనభర్తనెట్లు సేవింపుచున్నదో అటువలెనే ముముక్షుండైన జీవుండు దృఢవిరక్తిచే బ్రహ్మనిష్ఠం ప్రజ్ఞాబలంబున దేహేంద్రియంబుల నిగ్రహించి సచ్చిదానందబ్రహ్మమునే ఆశ్రయించి బ్రహ్మము తానే పట్టువదలక బ్రహ్మవిద్యాస్వరూపిణియైన పరాశక్తిఁగూడి రమింపుచు, క్రీడించుచు, విహరింపుచు, ఆనందింపుచు, బ్రహ్మానందసుధారసపానసంతుష్టుండై పతివ్రత తనభర్తనెప్పుడును విడువనట్లు మాయాకల్పిత జగద్విషయంబుల నెప్పుడును కోరక దేహావసాన పర్యంతము బ్రహ్మానందరతిక్రీడా వినోదంబున నిత్యసంతుష్టుండై స్వదేహమందేవిదేహకైవల్యసుఖంబనుభవించునదియే ముక్తికాంతాపిలాసమని తాత్పర్యము.

“ఆరోపితనామరూపాదికం విహాయ సర్వ
తాధిష్ఠానభూత బ్రహ్మమాత్రదర్శనపరాః
పండితా ఇత్యర్థః, ఏవం బ్రహ్మతత్వ విజ్ఞా
నఖడ్గ నిర్భిన్నహృదయగంథ్యోమహాః
పునస్సాంసరిణం నసంభవతీత్యర్థః.”

అనగా లోకంబున బ్రహ్మవేత్తలైన పండితులు బ్రహ్మవిద్యాప్రభావమువలన ఆరోపితనామరూపగుణవికారంబులు మాయాకల్పితంబులని, త్యజించి, సర్వనామరూపవస్తువులయందును అస్తిభాతిప్రియరూపమై అధిష్ఠానముగానున్న ఆత్మవస్తువును సచ్చిదానందపరబ్రహ్మముగ దర్శించి ఆపరబ్రహ్మమే తమనిజరూపముగ నిశ్చయించి తనజన్మకర్మబీజాంకురమైన లింగదేహమును (అనగా బహు జన్మములనుండి దేహము తానని దృఢనిశ్చయమైన మనస్సంశయమును) బ్రహ్మము తాననెడి అనుభవజ్ఞానఖడ్గముచే ఖండించి అద్వయబ్రహ్మమయులై ప్రకాశించువారలు మరల పునర్జన్మమునొందరని తాత్పర్యము.

శ్లో. నిత్యంసదానందరసానుభూతిం।అభిన్నవృత్త్యాత్మని కుర్వతాంసతాం। ఇంద్రియలోకేనకిమబ్జయోనేః కింవాహరేః కిమ్ముశివస్యతాత్పాత్ ॥

అనగా లోకంబున సత్పురుషులు యిట్లు స్వయంబోధవలన తమ నిజరూపము బ్రహ్మస్వరూపముగా గ్రహించి అద్వయబ్రహ్మమయులై బ్రహ్మానందసుధారసం బనుభవింపుచు బ్రహ్మవిష్ణురుద్రేంద్రాదులు తమ

కు ప్రసన్నమైనను "బ్రహ్మసత్యం జగన్మిథ్య" యను న్యాయంబున సర్వలోకవిషయములను స్వప్నతుల్యము గానిశ్చయించినసర్వాధిష్ఠానపరిపూర్ణసచ్చిదానందస్వరూపంబగు ముక్తికాంతనే పొందుచుందురని తాత్పర్యము.

స్వస్వరూపస్వయంబోధసమాప్తం

శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః

ముక్తికాంతావిలాసము.

రెండవభాగము.

యక్షగానము.

ముక్తికాంతావిలాస మనగా లోకంబున బ్రహ్మవిద్యాపరిపూర్ణులైన రాజయోగులు వైరాగ్యబోధోపకతులవలన బ్రహ్మానందసుఖ మనుభవించుచునది యని యర్థము.

అది యట్లంటే ఆదిపరబ్రహ్మమైనఆత్మయేపురుషుడున్నూ ఆపరబ్రహ్మశక్తియైన బుద్ధియేప్రకృతిన్నీ, ఆప్రకృతిపురుషసంయోగమే ముక్తికాంతాసంభోగ

మున్నూ, అయినందున యీ దేహధారియైన జీవుండు ప్రికృతిపురుషవివేకమువలన తనమూలప్రికృతినివశపరచుకొని వైరాగ్యబోధోపరతులవలన తనఆత్మశక్తిలో రమించునదియే ముక్తికాంతాసంభోగమని చెప్పబడుచున్నది.

ప్రికృతి యనఁగా ఆవరణశక్తి, విక్షేపశక్తి, యిచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, అని పంచశక్తులై ప్రపంచమును సృజించునదిన్నీ, పురుషుఁడనగా యీపంచశక్తులకున్నూ అధిష్ఠానమై ప్రికాశించువాడున్నూ అయినందున తానైన ఆత్మను మరపించునది ఆవరణశక్తిన్నీ, దేహము తానని తోపించునది విక్షేపశక్తిన్నీ, విషయములందాశపుట్టించునది యిచ్ఛాశక్తిన్నీ, విషయభోగముల యందు రుచిపుట్టించునది జ్ఞానశక్తిన్నీ, విషయసుఖముల ననుభవింపజేయునది క్రియాశక్తిన్నీ అగుటవలన సంకల్పవికల్పములు, జననమరణములు, జాగ్రినిద్రిలు మొదలైనప్రకృతిగుణంబులు బ్రిహ్మమైన తనయందు థారోపితములై అసంగచిద్రూపమైన ఆత్మకు స్వరూపవిస్మృతి కలుగుచున్నది. కాబట్టి ఆత్మయైనపురుషుండు వైరాగ్యబోధోపరతులచే తన విషయేచ్ఛాశక్తిని ముముక్షేచ్ఛయందును, లోకజ్ఞాన

శక్తిని ఆత్మజ్ఞానమందును, విషయభోగశక్తిని ఆత్మాను భవమందును మరలించి ఆవరణవిక్షేపశక్తులను వశపరచుకొని తనపరాశక్తియైన ఆత్మపత్నితో క్రీడించునదియే ముక్తికాంతావిలాస మని తాత్పర్యము.

వైరాగ్యబోధోపరతుల వివరణము.

వైరాగ్యమనగా యిలమీఁదం బ్రతుకేల వేల్పులవరంబేలా! ధనంబేల చంచలగంధర్వ పురీవిడంబనము-లైశ్వర్యంబులేలా! జగంబులబుట్టించు-తలంపునం బ్రకృతితోఁ పొత్తై మదింబాసి-నిర్మలమై-వాఙ్మనసామితంబగు పరబ్రహ్మంబునే జెందెదర.

అనగా జీవులకు యిచ్ఛయేజన్మము, జన్మమే దుఃఖము, దుఃఖమేనరకము, నరకమేమృత్యువు, ఆత్మయేదైవము, దైవమేసత్యము, సత్యమేజ్ఞానము, జ్ఞానమేమోక్షము అయినందున జన్మముకంటె దుఃఖమున్నా, మోక్షముకంటె సుఖమున్నా యేలోకమునందును లేదని నిశ్చయించి జీవన్ముక్తికొరకై పరితపించునదియే సంపూర్ణవైరాగ్యము.

బోధయనగా సీ॥ హరిరామనీవునా యంతరంగమునందు సాక్షివై యుండుటసత్యమైతే పావన

యామైన పాంచభౌతికమైన కాయంబుదలముఁగడుగ నేలా। విత్తక్షీణంబైన పీడను కర్మంబు—వేధించు వేల్పుకు వెరువనేలా। మమకారముడిగినా—మానును కర్మంబు—మోహంబు లుడిగిన మోక్షమిదియే। నిష్టయ్యారీతి నిజముగా నిలచినేని—మనసుదృఢమైతె చాలదా మాయ గెలువ। భ్రాంతు లుడిగిన బ్రహ్మంబు బట్టబయలు। రామతారకదశరథరాజతనయ.

అనగా యీజగద్రక్షుడైన పరబ్రహ్మమే ఆత్మారాముడై ప్రతిశరీరములోను ప్రకాశించుటవలన యీశరీరము పరమపవిత్రమైన దేవాలయమనిన్ని, దేహధారియైన జీవుండు పరబ్రహ్మమైన దేవుండనిన్ని శృతిగురుస్వానుభవంబులచే స్పష్టమైనందున జీవుండైన తాను దేవుండని త్రికరణశుద్ధిగా నమ్మి నిశ్చయబుద్ధి గలిగి దేహము తా ననెడు జీవభ్రాంతిని విడిచియుండు నదియే స్వారాజ్యాభిషిక్తమైన సద్గురుబోధ యని తాత్పర్యము.

ఉపరతి యనగా సీ॥ వేదాంతమనుచు బ్రహ్మాదు లెంచిన వెలుఁగు—నాదాంత సీమను నలరవెలుగు। సాధుజనానందసంపూర్ణమై వెలుగు—బోధకునిలయమై పొసగవెలుగు। ద్వాదశాబ్జమధ్యమందుదయించునా వెలు

గు। సూక్ష్మనాళంబునజొచ్చి వెలుగు। శతకోటిభాస్కర ద్యుతులమించిన వెలుగు—మేరుపుశిఖరంబుమీాది వెలుగు। అట్లు వెలిగెడి బ్రహ్మంబు నాత్మయనుచు—దెలియనేర్చినవాడె పో దేవుడనగ। మధురపురిపాల మునిజనహృదయలోల వేణుగోపాలభక్తసంత్రాణశీలా.

అనగా లోకంబున గురుదీక్షాపరుండైన జీవుండు ''స్వస్వరూపే స్వయంజ్యోతి స్వస్వరూపే స్వయంరతి.'' అనునట్లు అఖండసచ్చిదానందపరబ్రహ్మమైన తనయాత్మ కోటిసూర్యప్రకాశమై అంతరబాహ్యములందు ప్రకాశించుచున్నదని అంతర్లక్ష్యముచే దర్శించి అంతటనుంచి తనయంతఃకరణమును ఆత్మయందు రమింపజేయునదే ఆత్మారతి యని చెప్పబడుచున్నది. ఇట్లు వైరాగ్యబోధాపరతులవలన ఆత్మసాక్షాత్కారపరుండైన జీవుండు తనబ్రహ్మవిద్యాప్రభావమును సద్గురురూపంబైన పరబ్రహ్మవిలాసమని స్వానుభవపూర్వకంబున నిట్లు ప్రకటించుచున్నాడు.

సావేరిరాగం – ఆటతాళం.

అదుగో సద్గురునివిలాసము। జీవయిదెంతునుటే స్వప్రకాశము। అదుగో సద్గురుపాదపద్మము। హృదయవీధిని [illegible] విధినిషేధములేని బ్రహ్మము

సదమలంబై వెలుగుచున్నది ॥అదుగో॥ అండాండము లకాధారమై యున్నది। పిండబ్రహ్మాండాతీతమైయున్నది। ... భావాభావ్యగుణమన। యఖండమై వెలిగేటి జ్యోతి। దండిగాగనుగొన్నవారికి పండువెన్నెలపగిది నున్నది ॥అదుగో॥ భావభావతీతమైనది। జీవాత్మైవబ్రహ్మమైయున్నది। నీవారశూకాగ్రమందున నిలయమై సమహాప్రకాశము దేవరహస్యంబై వెలుంగుచు దివ్యముగగనుపట్టుచున్నది ॥అదుగో॥ బోధకునిలయమై యున్నది। యేబాధలుగాననిచ్చిన్నది। యీాధరనుయీాగంటె పరశివస్వామి సద్గురుబోధనామది పాదుకొనిబ్రహ్మాండమంతయు పట్టపగలై వెలుగుచున్నది ॥అదుగో॥

అనగా లోకంబునబ్రహ్మజ్ఞాన సంపన్నులు పరబ్రహ్మవిలాసంబైన బ్రహ్మానందము పరమగురునియుపదేశంబువలన సిద్ధించునదిగాని అన్యథాలభించునది కాదనిన్నీ। బ్రహ్మవిలాసము నెఱింగించిన సద్గురువేపరబ్రహ్మమనిన్నీ ఆపరబ్రహ్మవిలాసమే సద్గురువిలాసమనిన్నీ। ఆసద్గురువిలాసమే ముక్తికాంతావిలాసమనిన్నీ। నిశ్చయించి సద్గురుపాదపద్మంబులు తమహృదయపద్మంబుననిలిపి సదాభజింపుచు సద్గురుకటాక్షలబ్ధంబైన ఆత్మబోధను తమహృదయంబున రమింప

చేయుచు అఖండసచ్చిదానందస్వరూపంబైన పరబ్ర హ్మమునుదర్శించి అండపిండబ్రహ్మాండములునిండి పండువెన్నెలవలె పట్టపగలై వెలుగుచున్న పరంజ్యోతియే పరమపదంబనిన్ని, ఆపరమపదమైవంశ్యమే మోక్షసామ్రాజ్యమనిన్ని, ఆ మోక్షసామ్రాజ్యమై భవనమే ముక్తికాంతావిలాసమనిన్ని, గ్రహించి యాముక్తికాంతాసంభోగసుఖంబు నిట్లుప్రకటించుచున్నారు.

రాగం—తాళం.

చక్కనిముక్తివధూటి-మది-జొక్కతి నిన్ననిబోటి।
చక్కరబొమ్మలమేటి-వేరెక్కడ నీకును సాటీ॥చ॥
నిన్నుగానని వారు-సురలన్నను ధన్యులుగారు।నిన్నె
రుగకయున్నారు-సంపన్నులె జగతిలో వారు॥చ॥
ఎందుకు నీదయరాదూ-వేరెందును నామదిబోదు।
సందియ మేమియులేదు-నినుబొందక సౌఖ్యముగాదు॥
మానక సెప్పుదునేను-నీమరలున బడియున్నాను।
ఆనందాంబుధిలోనూ-నన్నిక నైన దేల్పగనగునుచ॥
మానులబొందుమిరారి-రిపునాయల ద్రుంచక రారి।
జ్ఞానులచెంతనొయారీ-నను శంకరు జేయవెచేరి॥చ॥

అనగా లోకంబున అఖండమండలాధిపత్యంబైన రాజ్యలక్ష్మియైనను, అనేకకోటిసంచయంబులు

గల ధనలక్ష్మియైనను, మోక్షలక్ష్మికి దాసిస్తైనందు
న బ్రహ్మవిద్యాధురంధరుండైన పర్వజ్ఞుండు "సామ్రా
జ్యంభోజ్యం స్వాత్మరాజ్యసుఖేరమే" అనునట్లుమోక్ష
సామ్రాజ్యమహాలక్ష్మియగు స్వాత్మపత్నితో సంభో
గింపుచు ఓముక్తికాంతా! మోక్షసామ్రాజ్యవైభ
వంబైనను నీసంభోగమునకు సమా
నముగాదుగదా। రంభాదిదేవకాంత
లైనను మాయకాంతలేగాని ముక్తికాంతలుగారు
గదా; అట్టిదేవకాంతలసంభోగమైనను తుచ్ఛభోగమే
గాని నిత్యభోగముకాదుగదా; బ్రహ్మాదిదేవతలకైన
ను నీసంభోగములభింపదుగదా; బ్రహ్మాదులకైనను
నీసంభోగమువలవగాని జన్మసాఫల్యముకానేరదుగదా;
ఇట్లు సర్వోత్కృష్టమైన నీసంభోగంబుగోరక లోకం
బున మానవులు రంభాసంభోగమును గోరుచుందురు.
ఎన్నికోట్లజన్మంబుల పుణ్యఫలంబుననో యీజన్మంబున
నాకు నీసంభోగంబు లభించినది. నీదర్శనమాత్రముననే
నామనంబునవనీతంబై కరిగిపోవుచున్నది. నీతోసంభో
గించినప్పుడీమనంబేమైయుండునో తెలియకున్నది. నీ
తోగలసి అన్యోన్యగాఢాలింగన చుంబనాదులచే రతి

క్రీడసల్పెడువాడు సాక్షాత్పరమేశ్వరుండుగాని జీవుండు గాడు. లోకంబున ముక్తికాంతతో రమించనివాడు నీతో సంభోగించని నవమన్మథుడైనను నపుంసకుడన బడుచున్నాడు. నామనంబెప్పుడునూ నీసంభోగంబునకే పరితపించుచున్నదిగాని తుచ్ఛభోగంబును గోరుటలేదు. లోకంబున మహాఋషులైన మహానులందరును నీసంభోగమునకే నిరీక్షించుచుందురు. నీయందే మోహితులై యుందురు. నీవును నిస్సంగులనే వరింతువు. నిష్కాములనే రమింతువు. నీపరిపూర్ణకటాక్ష వీక్షణంబున ఆవరణవిక్షేపమాయనుతొలగించి నిత్యానందరతిక్రీడా వినోదంనబునను స్వారాజ్యాభిషిక్తుని జేయుచుందుమని అనేకవిధంబుల ముక్తికాంతనుకొనియాడి, కొనియాడి బ్రిహ్మజ్ఞానమహాత్వంబు నిట్లు ప్రికటించుచున్నాడు.

రాగం-తాళం.

జ్ఞానమా-ఆత్మజ్ఞానమా। తత్త్వజ్ఞానమా-దళి తాజ్ఞానమా॥ జ్ఞానమా-అజ్ఞానమనియెడి కానసముభ స్మంబుసేయు। మహానలంబవుగదవెనీకు-సమానమాయి తంబు॥ నాత్మజ్ఞానమా॥ పూనియజ్ఞానాంధకారము- లేనిదానిగ-జేయుజాలిన। భానుదీప్తిగదవెలోకము-లో నిననాత్మనవులకాత్మ ॥జ్ఞానమా॥ మానుగనజ్ఞానముని

మొడి-యేనుగనుపీనుగసేయు। ననూనబల కేసరివిగదవె
ధీనిధులకరయంగనాత్మ ॥జ్ఞానమా॥ నీనిజస్థితిగానన్నేర్చి
న-వానిశంకరుజేయుదువుబహు। మానమహిమ-పున
ర్భవంబునులేని గతిబొందించితి ॥ఆత్మజ్ఞానమా। భక్తి
జ్ఞానమా॥జీవులకు॥

అనగా లోకంబునజీవులకు వ్యవహారజ్ఞానమని, పరమార్థజ్ఞానమని జ్ఞానము రెండువిధములు. అందువ్యవహారజ్ఞానమనగా దేహావర్ణాశ్రమ నామరూపంబులు ఆత్మయందారోపించుకొని దేహముతానని ప్రవర్తించునది ఆరోపితజ్ఞానమనిన్నీ, పరమార్థజ్ఞానమనగా దేహావర్ణాశ్రమ నామరూపంబులు మాయాకల్పితంబులనిన్నీ, దేహధారియైనజీవుండు అకల్పితస్వయంబ్రహ్మమైన దేవుండనిన్నీ గ్రహించి బ్రహ్మముతానని ప్రవర్తించునది అధిష్ఠానజ్ఞానమనిన్నీ చెప్పబడుచున్నది. అనేకజన్మములనుండి దేహముతానని వ్యవహరించెడు జీవుని యీజన్మమందు దేవుడుతానని యెరిగించి జీవన్ముక్తినొందించుటవలన జ్ఞానమే మోక్షస్వరూపమనిన్నీ దేవతులకైనను దుర్లభమైనదనిన్నీ, బ్రహ్మాదులకైనన్నుజ్ఞానములేక మోక్షముసిద్ధిచదనిన్నీ, లోకంబుజ్ఞానమె సర్వోత్కృష్టముగా కొనియాడబడుచున్నది. జ్ఞాన

మన్ననూ, ఎరుకన్ననూ, తెలివన్ననూ, ప్రజ్ఞన్ననూ, ఆత్మన్ననూ, జీవుడన్ననూ, దేవుడన్ననూ, పరియాయనామంబులుగాని బ్రహ్మవస్తువొక్కటియనియర్థము. పరబ్రహ్మమైన దేవుడొక్కడే తెలివి రూపమైనసర్వజీవులలోను నేనునేననిపలుకుచున్నాడనా। నిముషమాత్రములో దేవునిజూపించి ఒక్కయుక్తిలో ముక్తినిపొందించుచున్న ఓఆత్మజ్ఞానమా; లోకంబున జీవులకు దారాపుత్రసంసారము తనది యనే జ్ఞానారణ్యమును స్వరూపజ్ఞానదావానలంబున దహించుదానవున్నా, దేహము తానని భ్రమించెడు అజ్ఞానాంధకారమును ఆత్మజ్ఞానసూర్యోదయంబున నివర్తించుదానవున్నా, కామక్రోధాదిమదగజంబులను బ్రహ్మవిద్యాప్రబోధపరాక్రమసింహమువై సంహరించుదానవున్నా, అయినందున సర్వలోకములయందునూ ప్రజ్ఞాస్వరూపమైన నీవే ప్రకాశించుచున్నావు; సర్వప్రకార్యములును నీప్రజవలననే నిర్వహింపబడుచున్నవి. సర్వభోగంబులును నీవలననే సిద్ధించుచున్నవి; గనుక సర్వోత్కృష్టమోక్షస్వరూపంబగు నీమహాత్త్వంబు బ్రహ్మాదులకైనను గ్రహింపరానిచో నరాధముడైన నేనెట్లు గ్రహింతును? యిట్టి బ్రహ్మజ్ఞానప్రభావమువలన జ

స్మమృత్యు ప్రతిబంధవిముక్తుండనై శాశ్వతమోక్ష సామ్రాజ్యవైభవ మనుభవింపుచు అనాదిమూలాజ్ఞానప్రతిబంధము నిట్లు విడిపించుకొనుచున్నాడు.

రాగం—తాళం.

ఎంతపాపజాతివే-అజ్ఞానమా। నాచెంతవదలిపోవవే-యజ్ఞానమా॥ ఎంతతులువదానవే-యజ్ఞానమా। నీవంత మింకమానవే యజ్ఞానమా॥ ఇన్నాళ్ళదాకనో-యజ్ఞానమా। నేనిన్నెరుంగనైతినే-యజ్ఞానమా॥ఎంత॥ అల్లిబిల్లిశాయకే-యజ్ఞానమా। నీయిల్లుకాలిపోను-ఓయజ్ఞానమా॥ఎంత॥ కల్లలాడించకే-యజ్ఞానమా।నీతల్లికడుపు కాలనో-యజ్ఞానమా॥ఎంత॥ నీహాతం చేమాయెనే-యజ్ఞానమా। దుష్టాశలెందుబోయెనే యజ్ఞానమా॥ఎంత॥ నీటక్కులన్నిమానవే-యజ్ఞానమా। మాయచిక్కులన్ని తెలసెనేయజ్ఞానమా॥ఎంత॥ నాశంకలన్నిదీరెనే-యజ్ఞానమా। నేశంకరుండనైతినే యజ్ఞానమా॥ఎంత॥

అనగా లోకంబున జీవులకు అజ్ఞానమనగా తానెవరో, తన స్వరూపమెట్టిదో, విచారింపని యవివేకముగాని జ్ఞానములేని జడమని యర్థముగాదు. గనుక నిత్యానిత్యవివేకమువలన నిత్యమైన బ్రహ్మము తన స్వరూపముగా గ్రహించిన జీవుండు జన్మకర్మ

మూలంబైన యవివేకమును పిశాచముగాను, అశ్రద్ధ పెనుభూతముగాను, నిశ్చయించి యీజన్మంబున తన లోనుండి తొలగించి యికముందు యీపాపగ్రహంబులు మరల తన్ను బొందకుండునట్లు మనోవాక్కాయ కర్మములచే నిట్లు మారణహోమము చేయుచున్నాడు. ఓయవివేకపిశాచమా? వివేకవంతమైన మానుషజన్మ మెత్తియును, ద్విపాదపశువులనే దేహము తానని తోపించుచున్నావుగదా; యిట్టిపాపము నన్నికపొందించకుము.

ఓయశ్రద్ధపెనుభూతమా? వేదాంతశాస్త్రము చదివినను బ్రహ్మనిష్టచేయనీయక విషయభోగములను మరగించి స్వస్వరూపమును మరపించుచున్నావుగదా. యిక నన్నిట్లు మోసముచేయకుము.

అనేకజన్మములనుండి అజ్ఞానమేజన్మకర్మమూల మని తెలియనీయక జననమరణసాగరంబున ముంచు చుంటివి. యిక నన్నట్లు ముంచకుము. ప్రజ్ఞానమే బ్రహ్మమనీ, అజ్ఞానమే మాయనీ, తెలిసినది గనుక ఆవరణవిక్షేపమాయచే నన్నిక చిక్కుల బెట్టకుము. లోకంబున పండితులైనను కాంతాకనకములచే మోహింపజేసి మృత్యువుపాలు చేయుచున్నావు. న

న్నట్లు చేయక యింతటితో విడిచిపొమ్ము.

సర్వభోగసంతుష్టివలన సర్వవిషయాశాసముద్రమును తరించితిని, గనుక యిచ్ఛా, జ్ఞాన, క్రియారూపంబున నన్ను విషయాశనుపొందింపక విడిచిపొమ్ము.

శృతి గురుస్వానుభవబలంబున పుట్టని, చావని పరబ్రహ్మము నే నైతిని గనుక మాయాకార్యంబులైన సర్వసంశయములు మటుమాయమగుచున్నవి. బ్రహ్మమైన నాయందు జ్ఞానాజ్ఞానములు రెండును లేనందున మాయగాని మాయాకల్పితమైన జగత్తుగాని ఎప్పుడునూ లేదని తనపరిపూర్ణబ్రహ్మనందసంతుష్టియైన జీవన్ముక్తి స్థితి నిట్లు ప్రకటించుచున్నాడు.

రాగం—తాళం.

ఏమికోదువామాకు-మరి-ఏమిచింతామాకు కామధేనువగుచుముక్తి। కదసియుండేమాకు ॥ఏమికోదువా॥ సకలామ్నాయ - శాస్త్రములసారామబ్బెమాకు। త్రికరణాశుద్ధిగమేలు - తెరవుదొరకేమాకు॥ ఏమికోదువా॥ చూపులందు తగులులేని-చూపుదొరికేమాకు। ఆపోజ్యోతిరూపామందు నలరగల్గెమాకు॥ ఏమి॥ మాయావికృతూలెల్లమాసె। మార్గమబ్బెమాకు। శ్రేయాములకుమూలమైనసిరి లాభించెమాకు॥

ఏమిా॥ ముక్తికాంతాభోగ్యమైన-యుక్తిదారి కేమాకు
పీరక్తిభక్తి భావమందు - శక్తిగలిగెమాకు ॥ఏమిా॥
శంకలేని ఆత్మజ్ఞానా-మింకదారి కేమాకు। శ్రీశంకర
సద్గురునిబోధ-సిద్ధిగలిగేమాకు ॥ఏమిాకొదువా॥

జీవన్ముక్తియనగా గీ॥ తలపుచేతగలుగుతార
కబ్రహ్మంబు। తలచిచూడ తానెతత్వమగును। తల
పులోనెతలపు తన్నుతానెరిగిన విశ్వదాభిరామ వినుర
వేమా॥ అన్నట్లు జీవుడైనతాను దేవుడుతానని తన్ను
తానెరుగునదే ఒక్కయుక్తిలో ముక్తియైయున్నది.
తాననగా తెలివిరూపమైన ఆత్మయున్నూ, సంకల్ప
రూపమైన మనస్సున్నూ, రెండున్నూగలసి దేహాభావ
ముచేత జీవుడనిన్నీ, ఆత్మభావముచేత దేవుడనిన్నీ,
చెప్పబడుచున్నదిగాని, జీవుడుతానని, దేవుడుతానని
మనస్సుకున్నూ, ఆత్మకున్నూ వేరువేరుగా చెప్పబడదు.
గనుక తెలివిరూపమైనఆత్మ, తనతలపులో సాక్షియై
వెలుగుచున్నదని తనతలపులోనిలిపి దేహముతాననే
తలపునువదలి దేవుడుతాననితలపోయుచుండిన తనతల
పులో వెలుగుచున్నతారకబ్రహ్మము తనకు ప్రసన్న
మై తనతలపుతెలివిలోగలసి తారకబ్రహ్మముతానై
ప్రకాశించునదియే ఆత్మసాయుజ్య మనబడుచున్నది.

యిట్లు బ్రహ్మసాక్షాత్కారపరుండైనవానికి ముక్తికాంతాసంభోగమును కామధేనువవలెనున్నా, బ్రహ్మవిద్యానందమును కల్పవృక్షమువలెనున్నా తన్నాశ్రయించి సర్వభోగసంతుష్టినొందించుటవలన నాకేచింతయు లేదనిన్నీ, నాకు సర్వవేదాంతరహస్యంబైన స్వారాజ్యాభిషేకము సిద్ధించినందున నామె మనోవాక్కాయములు త్రికరణశుద్ధిగా పరబ్రహ్మమునే భజింపుచున్నవనిన్నీ, నాయంతఃకరణము ఆత్మజ్యోతి యందు నిలచి దహరాకాశమునే దర్శించుటవలన మాయాస్వరూపములందు చిక్కుబడనివిజ్ఞానదృష్టిలభించినదనిన్నీ, నాకు సర్వోత్కృష్టమైన మోక్షలక్ష్మి లభించుటవలన అష్టైశ్వర్యములయందును నిస్పృహాత్వము గలిగినదనిన్నీ, నాయిచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తి ముక్తికాంతాసంభోగమందు మరగియుండుటవలన విషయ భోగములందు విరక్తిన్నీ, ఆత్మోపరతియందనురక్తిన్నీ గలుగుచున్నవనిన్నీ, నాకు సద్గురుకటాక్షంబువలన సర్వసంశయంబులు నిర్మూలంబై జన్మరహితంబైన విదేహకైవల్యము నాస్వదేహమందే సిద్ధించుటవలన జన్మసాఫల్యముంజెంది నిరంతరము గురుభజనంబు జేయుచు కృతార్థుడగుచున్నాడని తాత్పర్యము.

రాగం—తాళం.

గురుచరణాన్స్మరణామృతపానము। వరయోగులకిదిజీవనము॥ పరమహంసగురుపాదసేవనము। పరమామృతసంజీవనము ॥గురు॥ మరణవ్యాధులకు-మహాదామధము। జననదుఃఖసంహారకము ॥గురు॥ దేహిదేహగుణ-మోహావిచ్ఛేదము। దివ్యజ్ఞానసుఖదాయకము ॥గురు॥ సాంఖ్యతారకమ-నస్క-విచారము। స్వస్వరూపసందర్శనము॥గురు। స్థూలసూక్ష్మతను-కారణలింగము। సునీలమధ్యమునసంగమము ॥గురు॥ సూర్యదాసగురు-సూత్రసంధానము। స్వప్రకాశమే కేవలము॥

శ్లో॥ నగురోరధికంసాధ్యం। నగురోరధికంతపః।
నగురోరధికంధ్యానం। నాస్తితత్త్వంగురోఃపరం॥

అన్నట్లు లోకంబునమముక్షువులకు సద్గురుబోధయే ముఖ్యసాధనమైనందున మోక్షాసక్తులైనసజ్జనులు సద్గురువును యిష్టదైవముగాప్రేమించి చతుర్విధశుశ్రూషలతో సేవించి సద్గురూపదిష్టంబైనబోధసూత్రమును గ్రహించి స్వారాజ్యాభిషిక్తులై మోక్షసామ్రాజ్యసుఖం బనుభవింతురుగాక! నిర్హేతుకజాయమాన

కటాక్షంబున సద్గురుప్రసాదంబు లభించుగాక! ఈముక్తి కాంతావిలాసంబు లోకంబున బ్రహ్మవిద్యావిలాసంబై ప్రబలించుగాక!

ముక్తికాంతావిలాసము
సంపూర్ణము.

ఓమ్
తత్సత్
బ్రహ్మైవాహమస్మి

గద్యం.

ఇది శ్రీశంకరమంచి లక్ష్మీనృసింహ సద్గురు
కటాక్షలబ్ధంబును బ్రహ్మవిద్యాప్రబో
ధంబును శ్రీగవరాజవంశపవిత్ర
లక్షణామాత్యపుత్ర సూర్యనా
రాయణశర్మణా విరచితంబు
ను, ముక్తికాంతావిలా
సంబను మోక్షగ్రంథము
సంపూర్ణము.

ప్రకటన.

1 జగన్నాటక విలాసము.

2 విదేహాకైవల్యము.

3 అనుభవదర్పణము.

4 సతీపతిహితోపదేశము.

5 పరమార్థబాలబోధ

6 ముక్తికాంతావిలాసమున్ను యీరయారు గ్రంథముల వాక్యాన్ను లోకంబున ముముక్షువులకొరకు భగవదర్పణము చేయబడినవి. గనుక లోకంబున ధర్మాత్ములు యీమోక్షగ్రంథములను భగవత్ప్రీతిగా ముద్రించి ప్రకటింపగోరుచున్నాడను.

ఈగ్రంథములు వలయువారు

మ.రా.రా. శ్రీ ఎర్రిమిల్లి వెంకటబంగారావుగారు.

పాశర్లపూడి. నగరంతాలూకా.

గోదావరిజిల్లా.

అని వ్రాయవలెను.

జగపతిముద్రాక్షరశాల—పెద్దాపురం.

10399